# వార్షిక పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయి

## విద్యార్థులు బాగా చదివి, పరీక్షలు బాగా రాయాలి

## ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి

## జుక్కల్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో ఘనంగా ఫేర్ వేల్ పార్టీ

జుక్కల్, బతుకమ్మ : ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్న వార్షిక పరీక్షలు సీసీ కెమెరాల నీడలో జరుగుతాయని, విద్యార్థులు బాగా చదివి పరీక్షలు బాగా రాయాలని జుక్కల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి అన్నారు. వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జుక్కల్ సర్పంచ్ సావిత్రి సాయ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంటర్ చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించి తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని అన్నారు. బాగా చదివితేనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. అనంతరం జుక్కల్ మాజీ సర్పంచ్ బొంపల్లి రాములు మాట్లాడుతూ మంచి ర్యాంకులు సాధించి జూనియర్ కాలేజ్ పేరును నిలబెట్టాలని అన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ సర్పంచ్ సావిత్రి సాయి గౌడ్, జుక్కల్ మాజీ సర్పంచ్ బొంపల్లి రాములు, జుక్కల్ సొసైటీ చైర్మన్ శివానంద్ పటేల్, బస్వాపూర్ సర్పంచ్ వెంకటరమణ సురేష్ గొండ, జుక్కల్ ఉప సర్పంచ్ షేక్ ఫిర్దౌస్, బస్వాపూర్



ఉప సర్పంచ్ అనిల్, ఎక్స్ ఏఎంసీ చైర్మన్ సాయ గౌడ్, మద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ పాండురంగ, కామారెడ్డి గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ప్రెసిడెంట్ గంగాధర్, ఏఏపిసి చైర్మన్ మాధవి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలను సందర్శించిన కలెక్టర్





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఆర్మూర్, నందిపేట్ మండల కేంద్రాలలో గల భవిత సెంటర్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సందర్శించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన ఈ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ఆర్మూర్ పట్టణంలోని భవిత కేంద్రంను తనిఖీ చేసి, నిర్వహణ తీరుతెన్నులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. చిన్నారులను కలెక్టర్ ఆప్యాయంగా పలకరించి కరచాలనం చేస్తూ, వారికి చాక్లెట్లు పంచి పెట్టారు. పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారిని గాయపర్చే పదునైన వస్తువులు వంటివి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. యాక్టివిటీ రూమ్, థెరపీ రూమ్, టాయిలెట్స్, ఆఫీసు గదితో పాటు భవిత కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం నందిపేట్ మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న భవిత సెంటర్ ను సందర్శించారు. పనులను వేగంగా, నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. చిన్నారులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ర్యాంపు వంటి వసతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు జి.రవి, ఉదయ్ కిరణ్ తదితరులు ఉన్నారు.

# వేసవిలో పట్టణంలో నీటి ఎద్దడి రానివ్వం

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

### బుర్ర మత్తడి, ఫిల్టర్ బెడ్ల పరిశీలన

### అధికారులకు కీలక ఆదేశాలు జారీ

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచనలతో తాగునీటి నివారణకు ప్రణాళిక

కామారెడ్డి, బతుకమ్మ :రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కామారెడ్డి పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సూచన మేరకు బుధవారం ఆమె పట్టణంలోని బుర్ర మత్తడి, ఫిల్టర్ బెడ్లను మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ల పనితీరును పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బుర్ర మత్తడి వద్ద ప్రస్తుతం ఉన్న వనరులకు అదనంగా మరో మూడు కొత్త బోర్లు వేయించాలని, వీటికి అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేకంగా ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఏఈ వేణు ప్రసాద్‌లకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఫిల్టర్ బెడ్ల వద్ద పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని సూచించారు. ప్రతి ఇంటికి తాగునీరు సక్రమంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని





కోరారు. వేసవి ప్రణాళికలో ఏవైనా లోపాలు ఉంటే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఏఈ వేణు ప్రసాద్‌లతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు అన్వర్, కాల్ల గణేష్, భాస్కర్ గౌడ్, గడ్డమీద మహేష్, అంజద్, లడ్డు, భూపతి, గంగాధర్, వాజిద్, లోలం శ్రీనివాస్, జెర్సీ నర్సింహులు, మామిడి లక్ష్మణ్, కె. లలిత, బబ్లు, మాజీద్, జావేద్, యూనుస్, సిద్ధిఖ్, గ్యార సాయిలు, మన్సూర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లో గెలుపోటములు సహజం



మోర్తాడ్, బతుకమ్మ :క్రీడల్లో గెలుపు ఓటములు అనేవి సహజమని గెలిచినవారు సంతోషపడకుండా, ఓడినవారు కృంగిపోకుండా స్నేహపూర్వకంగా ఉండాలని మోర్తాడ్ మండల ఎంఈఓ సమ్మిరెడ్డి అన్నారు. క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులను అందించారు. బాలుర విభాగంలో మొదటి స్థానం మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ జట్టు కైవసం చేసుకోగా, మాక్లూర్ మండలం మామిడిపల్లి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో రెంజల్ మండలం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూలు జట్టు ప్రథమ స్థానంలో నిలువగా, ద్వితీయ స్థానంలో మోర్తాడ్ బాలికల పాఠశాల జట్టు నిలిచింది. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ గ్రామ సర్పంచ్ భోగా నిత్యానంద్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, మోర్తాడ్ వార్డు సభ్యులు మురళి, నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్యామ్, కోశాధికారి రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేష్, వైస్ ప్రెసిడెంట్ రాజేష్, నిజామాబాద్ సెక్రటరీ రమణమూర్తి, భాగ్యశ్రీ, భారతి, గీత, కార్తీక్, ఆనంద్, బాల్ బ్యాడ్మింటన్ సంఘ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు



# సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఏర్గట్ల, బతుకమ్మ :మండలంలోని బట్టపూర్ గ్రామనికి చెందిన పేద కుటుంబానికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాలే శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలే శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కరీం మాట్లాడుతూ బట్టపూర్ గ్రామానికి చెందిన పేద కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ది చేకూర్చాలని అడిగిన వెంటనే మంజూరు ఇప్పించిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున, లబ్దిదారుని తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంలో లబ్దిదారులు సునీల్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ప్రసాద్, నాగుల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వరం

### ఎంపీడీఓ సంతోష్ కుమార్

భీమ్ గల్, బతుకమ్మ :తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఒక వరం లాంటిదని ఎంపీడీఓ సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని బాబాపూర్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి అయిన జంగటి లింబాయి లబ్ధిదారురాలు ఇల్లును ఆయన గృహ ప్రవేశంకు ముఖ్య అతిథిగా హాజరై లంచానంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ ఇందిరమ్మ ఇల్లు తో పేదల సొంత ఇంటి కల నెరవేరూతుందన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్, ఉప సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏ ఈ తేజస్,పీ ఎస్ ప్రశాంత్ పాల్గొన్నారు.

